తెలంగాణ
# నేత్రం
తెలుగు దినపత్రిక
ప్రజల కోసం పోరాటం

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు

### ఆహ్వానం పలుకుతూ చంద్రబాబు ట్వీట్

అమరావతి,మే8(తెలంగాణ నేత్రం): ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5,800కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టు-బడి ప్రోత్సాహక కమిటీ-(÷ూఒఈ) కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందిందని సీఎం తెలిపారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీ-లో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫొటోను సీఎం షేర్ చేశారు.

Published from Telangana సంపుటి : 02 సంచిక :208 శుక్రవారం 09 - 05 - 2025 పేజీలు : 4 వెల : 5.00

# డౌట్ వస్తే కాల్చి పారేయండి




న్యూఢిల్లీ,మే 8(తెలంగాణ నేత్రం)ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్,పాకిస్తాన్ బార్డర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సరిహద్దులోని భారత పౌరులను లక్ష్యంగా చేసుకుని పాక్ కాల్పులు జరుపుతోంది.

మే 7న అర్ధరాత్రి పాక్ జరిపిన కాల్పుల్లో 13 మంది పౌరులు చనిపోయారు. మే 8న అమృత్ సర్ ను టార్గెట్ చేసిన పాక్ .. మిసైల్ తో దాడి చేసేందుకు ప్రయత్నించింది. అమృత్ సర్ పరిసర ప్రాంతాల్లో మిసైల్ శకలాలు లభ్యమయ్యాయి. దీంతో కేంద్రం అలర్ట్ అయ్యింది. సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది.అటు పాకిస్థాన్ బార్డర్ లోని రాజస్తాన్, పంజాబ్ బార్డర్ లను మూసివేశారు. రాజస్థాన్,పంజాబ్ లలో బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు.సరిహద్దులో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే కాల్చివేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది కేంద్రం. పాకిస్తాన్‌తో 1,037 కి.మీ సరిహద్దును పంచుకునే రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. సరిహద్దును పూర్తిగా మూసివేస్తున్నామని, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సరిహద్దు భద్రతా దళ సిబ్బందికి కాల్పులు జరపాలని ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారు. జోధ్‌పూర్, కిషన్‌గఢ్ , బికనీర్ విమానాశ్రయాల నుంచి విమానాల రాకపోకలను మే 9 వరకు నిలిపివేశారు. సుఖోయ్-30 ఎంకేఐ జెట్‌లు గంగానగర్ నుంచి రాన్ ఆఫ్ కచ్ వరకు వైమానిక గస్తీ నిర్వహిస్తున్నాయి. బికనీర్, శ్రీ గంగానగర్, జైసల్మేర్ , బార్మర్ జిల్లాల్లోని పాఠశాలలు మూసివేయబడ్డాయి, పరీక్షలు వాయిదా వేయబడ్డాయి. పోలీసులు ,రైల్వే సిబ్బంది సెలవులు రద్దు చేశారు. పంజాబ్‌లో, అన్ని పోలీసు సిబ్బంది సెలవులను రద్దు చేశారు. బహిరంగ సభలపై ఆంక్షలు విధించారు. సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను రద్దు చేశారు

## భారత్ దెబ్బ...
### ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ సైరన్లు!




-భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు
-ఇస్లామాబాద్‌లో మోగిన ప్రమాద ఘంటికలు
-పాక్ ప్రధాని కార్యాలయంలో అత్యవసర సమావేశం సందర్భంగా మోగిన సైరన్

న్యూఢిల్లీ,మే 8(తెలంగాణ నేత్రం)
భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు పలు ప్రధాన నగరాల్లో బుధవారం అలజడి రేగింది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత్ చేపట్టిన ప్రతీకార చర్యల నేపథ్యంలో

2

## జమ్మూ లక్ష్యంగా పాక్ దాడులు

### అప్రమత్తం అయిన రక్షణ దళాలు

న్యూఢిల్లీ,మే 8(తెలంగాణ నేత్రం): భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజాగా జమ్మూ లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్లతో దాడులకు యత్నిస్తున్నట్లు- జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. జమ్మూలోని ఓ ఎయిర్ స్ట్రిప్‌ను పాక్ లక్ష్యంగా చేసుకున్నట్లు- తెలుస్తోంది. మరోవైపు సాంబా జిల్లాలో పాక్ రేంజర్లు భారీఎత్తున కాల్పులకు తెగబడుతున్నట్లు- సమాచారం. పలుచోట్ల భారీగా సైరన్ శబ్దాలు వినిపిస్తున్నాయి. కిష్త్వార్, అఖ్నూర్ సహా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సైన్యం హెచ్చరికలు జారీచేసింది.

## పుట్టిన పాపకు సిందూర్ నామకరణం

### బీహార్‌లో ఓ కుటుంబం నిర్ణయం

పాట్నా,మే8(తెలంగాణ నేత్రం): బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు- చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్ తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అనే పేరు పెట్టినట్లు- తెలిపారు. ఈ

2

## పూర్తిస్థాయి యుద్ధం వస్తే భారత్‌దే విజయం

### అమెరికన్ మాజీ పైలట్ డేల్ స్టార్క్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే 8(తెలంగాణ నేత్రం): పాక్‌తో యుద్ధంలో భారత్‌దే విజయం అంటూ అమెరికా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఓ మాజీ పైలట్ నెట్టింట పెట్టిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. డేల్ స్టార్క్ అనే మాజీ పైలట్ గురువారం ఈ పోస్టు నెట్టింట పంచుకున్నారు. భారత్ గెలుపుపై తన మొత్తం డబ్బును పందెం కాసేందుకు సిద్ధమేనని అన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలను కచ్చితమైన మిసైల్ దాడులతో ధ్వంసం చేసింది. అయినా బుద్ధి తెచ్చుకోని పాక్ ప్రస్తుతం సరిహద్దు వెంబడి కవ్వింపు చర్యలకు

2

# దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు

### సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్, మే 08:(తెలంగాణ నేత్రం) ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు ఆయన వివరించారు.భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళు లర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

# భారత్ దెబ్బ...

## ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ సైరన్లు!

ఇస్లామాబాద్‌లో ఎమర్జెన్సీ సైరన్లు మోగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఇదే సమయంలో పాక్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కార్యాలయంలో కీలక సమావేశం జరుగుతుండటం గమనార్హం. పహల్గామ్ ఘటన అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు పాల్పడేందుకు ప్రయత్నించిందని, అయితే భారత బలగాలు ఆ ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టాయని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్లు, కీలక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం దాడులు నిర్వహించింది. ముఖ్యంగా లాహోర్‌లోని పాక్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను భారత దళాలు దెబ్బతీశాయి.

కొన్ని గంటల క్రితం పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ వంటి ప్రధాన నగరాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. సరిగ్గా ఇదే సమయంలో పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోని ప్రధాన మంత్రి కార్యాలయంలో ఉన్నతస్థాయి సమావేశం జరుగుతోంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌తో పాటు పలువురు ఉన్నతస్థాయి సైనిక అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలో నెలకొన్న భద్రతా పరిస్థితులపై చర్చిస్తున్న తరుణంలోనే నగరంలో ఎమర్జెన్సీ సైరన్లు ఒక్కసారిగా మోగడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనతో పాకిస్థాన్ అధికార వర్గాలు అప్రమత్తమయ్యాయి

# పుట్టిన పాపకు సిందూర్ నామకరణం

పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు. కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది మరణించినట్లు- భారత్ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ చర్యకు సిందూర్ అని కేంద్రం నామకరణం చేసింది. అదే రోజు.. కుందన్ కుమార్ మండల్‌కు కుమార్తె జన్మించడంతో ఆమెకు ఈ పేరును పెట్టారు.

# జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా

**ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇస్తారా**

**పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ**

న్యూఢిల్లీ,మే8(తెలంగాణ నేత్రం): భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్÷-టస్ట్రైక్స్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే టిఆర్ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు.

అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

# పూర్తిస్థాయి యుద్ధం వస్తే భారత్‌దే విజయం

దిగుతోంది. ఈ నేపథ్యంలో పరిస్థితులు ముదిరితే ఎలా అన్న చర్చ మొదలైంది. ఈ విషయంపై డేల్ స్టార్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్, పాక్ పైలట్లు- ఇద్దరితోనూ నేను గతంలో కలిసి పనిచేశా. ఈ పరిస్థితి ముదిరితే మాత్రం భారత్‌కే విజయం దక్కుతుందని నా అభిప్రాయం అని పేర్కొన్నారు. డేల్ కామెంట్స్‌కు పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పాక్ వద్ద అమెరికాకు చెందిన ఎఫ్-16, చైనాకు చెందిన జేఎఫ్-17 విమానాలు ఉంటే భారత్ వద్ద ఫ్రాన్స్‌కు చెందిన అత్యాధునిక రఫేల్ విమానాలు ఉన్నాయి. 4.5 తరం యుద్ధ విమానమైన రఫేల్.. భారత యుద్ధ విమానాల్లో అత్యాధునికమైనది. భారత ఉపఖండ పరిస్థితుల కోసం 13 ప్రత్యేక ఫీచర్లను కూడా రఫేల్‌కు జోడించారు. బియాండ్ విజువల్ రేంజ్ లక్ష్యాలను ధ్వంసం చేసే మెటియార్ మిసైల్స్, ఎల్టాక్రనిక్ యుద్ధరీతులకు ఉద్దేశించిన సాధనాలు, గొప్ప సామర్థ్యం కలిగిన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థలు ఈ విమానంలో ఉన్నాయి. ఫలితంగా యుద్ధ సమయాల్లో అత్యంత సమర్థవంతంగా ఈ విమానాలు తమ లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక హేమర్ బాంబ్స్, స్కాల్ప్ మిసైల్స్‌తో రఫేల్ యుద్ధ విమానాలు శత్రుదేశ మూలమూలాల ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక పాక్‌కు ఎఫ్-16లు విక్రయించేటప్పుడే అమెరికా ఎన్నో ఆంక్షలు విధించింది. భారత్‌పై ఈ విమానాలను వాడొద్దని స్పష్టం చేసింది. ఎఫ్-16ల వినియోగంపై వేయి కళ్లతో నిఘా పెట్టింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న పాక్‌కు ఎఫ్-16ల నిర్వహణ కష్టంగా మారింది. దీంతో, ఎఫ్-16 అన్ని అవసరాలకు వినియోగించుకోలేని పరిస్థితుల్లో పాక్ ఇరుక్కుపోయింది. జేఎఫ్ -17 యుద్ధ విమానాలు ఉన్నప్పటికీ వీటి సామర్థ్యం రఫేల్‌తో పోలిస్తే పరిమితమేనని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఆయుధాలు మోసుకెళ్లే సామర్థ్యం, యుద్ధసమయాల్లో శత్రువుల దాడుల నుంచి తప్పించుకోవడం, సుదూరాన లక్ష్యాలను ధ్వంసం చేసే సామర్థ్యంలో జేఎఫ్-17 రఫేల్‌తో పోలిస్తే వెనకబడే ఉంటోంది.

# మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

**అప్పుడే ఏడాది పూర్తి చేసుకున్న కూటమి**
**కళ్లు మూసి తెరిచే లోగా మూడేళ్లు పూర్తవుతాయి**
**ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది**
**పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్**

అమరావతి,మే8(తెలంగాణ నేత్రం): మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళ్లు గడుస్తాయి.. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం.. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు..వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ-, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ-, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీ-సీలతో పాటు- ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. నాడు-నేడు లేదు. ఇంగ్లీస్ మీడియం లేదు... పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు.. గవర్నమెంట్ బడులు రివర్స్‌లోకి వెళ్లాయి.. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటు-ంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి అన్నారు వైఎస్ జగన్.. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు 700 కోట్లు-, అలా ఏటా 2800 కోట్లు-, వసతి దీవెన కింద మరో 1100 కోట్లు- ఇవ్వాలి.. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది 3900 కోట్లకు బదులు 700 కోట్లు- మాత్రమే ఇచ్చాడు.. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు. దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం.. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు 300 కోట్లు- కావాలి. రూపాయి ఇవ్వలేదు.. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది.. రైతులకు ఏ పంటకూ గిట్టు-బాటు- ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో 2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం.. ఇప్పుడు విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది.. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో 2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈరోజు 4.60కి ఒప్పందం చేసుకున్నారు.. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి 3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా 1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారని ఆరోపించారు. ఇక, మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు-లో ఉంది.. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు అని దుయ్యబట్టారు జగన్.. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టు-కుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు.. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే అని విమర్శించారు. బాండ్ల పేరుతో కొత్త అవినీతికి తెరలేపారని ఆరోపించారు.. ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు.. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరుకున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ నేత్రం తెలుగు దినపత్రిక ప్రజల కోసం పోరాటం

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు...

**జమ్మికుంట: మే 8( తెలంగాణ నేత్రం)**



జమ్మికుంట:హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్థానిక మోత్కులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశలోనే రాజకీయ ప్రవేశం చేసి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులుగా, కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పార్లమెంటు సభ్యులను ఏకం చేసి తెలంగాణ గళాన్ని వినిపించి, సోనియా గాంధీ ని మెప్పించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో ముఖ్య భూమిక పోషించి మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో ముందు వరుసలో ఉండి నడిపించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా 42 శాతం కులగణన అమలుపరచడంలో ప్రముఖ పాత్ర పోషించారని, వారు రానున్న రోజుల్లో మరెన్నో పదవులను అధిరోహించాలనీ యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల పక్షాన కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మీ సేవా మార్గం ఎంతో మందికి దిక్సూచి..

**జమ్మికుంట: మే 8( తెలంగాణ నేత్రం)**



:తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడిన వీరుడిగా,అసెంబ్లీలో కులగణన బిల్లు పెట్టి బిసిల గొంతుకగా,ప్రజల మనసు గెలుచుకున్న బహుజన ముద్దు బిడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కై పరితపిస్తున్న మా అభిమాన నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

మంత్రి పొన్నం ప్రభాకర్ ని శాలువాతో సన్మానం చేసి గజమాలతో సత్కరించడం జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లడ్డు ఇవ్వడం జరిగింది

అధికారం లేనప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ని కాపాడటానికి విస్తృత పర్యటనలు, మండల స్థాయి వరకు కార్యక్రమాలు చేసిన నాయకులు పొన్నం ప్రభాకర్ . అవకాశాలను సమర్థవంతంగా పూర్తి చేయగలిగాం, నిరూపించుకున్నాం. మీ సేవా మార్గం ఎంతో మందికి దిక్సూచి..రాష్ట్ర సంక్షేమాభివృద్ధి లో రేవంతన్నకు అండగా ఉండే మా అభిమాన నాయకులు పొన్నం ప్రభాకర్ అన్న ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో.. చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, కిషన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, నారాయణరెడ్డి, చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్, సురేష్, హుజరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రెడ్డి, హుజురాబాద్ మండల అధ్యక్షులు మహేందర్, హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు తిరుపతి తది ఇతరులు పాల్గొన్నారు

## వృద్ధులకు చేతి కర్ర అందజేత



**గోదావరిఖని మే -08:( తెలంగాణ నేత్రం)**రామగుండం పట్టణంలో నిస్సహాయ వృద్ధులకు భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమ జన్మదినం సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంకొకరి తోడు అవసరం లేకుండా వారి సౌకర్యం కొరకు నడవడానికి చేతి కర్రను అందజేశారు. చేతి కర్రను వృద్ధులకుఅందజేయడ%శీ%, వృద్ధుల మధ్య జన్మదినాన్ని జరుపుకున్నంత సంతోషంగా ఉందని, లబ్ధిదారులు కళ్ళల్లో ఉన్న ఆనందమే నాకు ఆశీర్వాదం అవుతుందని, రాబోయే రోజుల్లో కూడా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లీ ,తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది...

**-పిల్లలు ఏదైనా సమస్య ఉంటే 1098 కు ఫోన్ చేయాలి**

**-స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లి, తండ్రి లేని పిల్లలు వారి సంరక్షకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, మే -08:( తెలంగాణ నేత్రం)**

జిల్లాలో తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు వారి సం రక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

# పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట: మే 8( తెలంగాణ నేత్రం)**



జమ్మికుంట :రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ లో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రాష్ట్ర బీసీ ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్.ఎస్.యూఐ రాష్ట్ర అధ్యక్షునిగా, మార్కెట్ చైర్మన్ గా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే దాడి జరిగినప్పటికీ కూడా వెనకడుగు వేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రిగా సేవలందిస్తున్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కందాల తిరుపతి దొడ్డి శ్యాం కుమార్ ఎగ్గెటి సదానందం జమ్మికుంట ఆర్థిదారుల మరియు దాడువాయిల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆర్తి ట్రేడర్స్ దాడువాయిలు హమాలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిజిగిరి షరీఫ్ దర్గాలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**జమ్మికుంట: మే 8( తెలంగాణ నేత్రం)**

:ఎన్ ఎస్ యు ఐ ఇమ్రాన్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా బిజిగిరిశరీఫ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు , అల్పాహారం పంపిణీ మొక్కలు నాటే కార్యక్రమంతెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా జమ్మికుంట మండలంలోని బిజిగిరిశరీఫ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గా లో చాదర్ లు సమర్పించడం జరిగింది ,దర్గా ఆవరణలో అల్పాహారం పంపిణీ చేసి మొక్కలు నాటడం జరిగింది...అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడిగా మొదలైన తన రాజకీయ జీవితం ఆ తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శిగా, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా, ఆ తర్వాత ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా,జాతీయ ప్రధాన కార్యదర్శిగా,మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆ తర్వాత కరీంనగర్ జిల్లా పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు...అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు బీసీ ఫోరం అధ్యక్షుడిగా తరువాత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవలు అందించారు.. ఆ తర్వాత 2023 లో జరిగిన ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు... వారి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ కి రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా మంత్రివర్గంలో అవకాశం ఇచ్చింది... ఎన్ ఎస్ యు ఐ నుండి మొదలైన పొన్నం ప్రభాకర్ ప్రస్థానం విద్యార్థి దశ నుండి విద్యార్థుల కోసం అనునిత్యం కోట్లాడి ఆనాటి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి ని ఒప్పించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ చేసిన ఘనత పొన్నం ది...వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఉన్నప్పుడు రైతుల పక్షాన కోట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత పొన్నం ప్రభాకర్ ది గల్లీ నుండి మొదలై ఢిల్లీ వరకు ఎదిగి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు ఆంధ్ర దుండగులు తో తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పెప్పర్ స్ప్రే తో దాడి జరిగిన కాని అదరకుండా,బెదరకుండా కోట్లాడిన ఘనత మన పొన్నం ప్రభాకర్ ది...కరీంనగర్ లో ఆనాడు బి ఆర్ఎస్ ప్రభుత్వం తో మెడికల్ కళాశాల కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి మెడికల్ కళాశాల సాధించిన ఘనత పొన్నం ప్రభాకర్ ది... ఇప్పుడు రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రిగా ఆర్టీసీ అభివృద్ధి కోసం,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో పొన్నం ప్రభాకర్ పాత్ర క్రియాశీలమైనది...బీసీ కులగణన సాధించి బీసీ ల గుండెల్లో చిరస్థాయి గా స్థానం సంపాదించుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ ది....నాటి నుండి నేటి వరకు పార్టీ కోసం కష్టపడుతు నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకుంటు వారికి అండగా ఉంటున్న పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్నీ జరుపుకొవాలని మనసారా కోరుకుంటు ఉన్నత శిఖరాలకు చేసుకోవాలని కోరుతున్నారు...ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, మాజీ ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి అజ్మత్, ఎన్ ఎస్ యు ఐ హుజూరాబాద్ నాయకులు మహమ్మద్ జియఉల్ అలీ, అలీశరీఫ్, చరణ్, దినేష్, యశ్వంత్, సురేష్, మహేష్, అనిల్, రాజేష్, నరేందర్, శ్రావణ్, అమీర్, మణిశ్,సిద్ధు,నరేష్, మధు 20 మంది యువకులు పాల్గొన్నారు...

